# మధ్యతరగతి వారికీ విదేశీ వైద్యవిద్య

## విద్యార్థులకు అవగాహన సదస్సు

**బంజారాహిల్స్, న్యూస్‌టుడే:** మధ్యతరగతి ఆదాయ వర్గాల వారికి సైతం విదేశాల్లో వైద్యవిద్య అభ్యసించే అవకాశం అందుబాటులోకి వచ్చిందని మెడికో అబ్రాడ్ సంస్థ అధినేత వి.రాజారామ్ పేర్కొన్నారు. చైనాలోని లియానింగ్ మెడికల్ యూనివర్సిటీ, మెడికో-అబ్రాడ్ సంస్థల సంయుక్త నిర్వహణలో బంజారాహిల్స్‌లోని హోటల్ తాజ్‌డెక్కన్‌లో విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో చైనా యూనివర్సిటీ డీన్ ప్రొ. లియాంగ్ ఝూంగ్‌బావో, ఉపాధ్యక్షులు ప్రొ.డింగ్ వేయిగాంగ్, వివిధ విభాగాల ప్రతినిధులు ప్రొ. రెన్‌పూ, ప్రొ.క్జీ యాంగ్‌ఫాంగ్, ఇండో-చైనా ఫ్రెండ్‌షిప్ అసోసియేషన్ ప్రతినిధి డా.మోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజారామ్ మాట్లాడుతూ పదేళ్లుగా తమ సంస్థ తరపున చైనా, ఉక్రెయిన్ బెలారస్ తదితర దేశాల్లో విద్యనభ్యసించేందుకు విద్యార్థులను పంపుతున్నామని తెలిపారు. లియానింగ్ మెడికల్ యూనివర్సిటీలో వైద్యవిద్య అభ్యసించిన విద్యార్థులు.. దేశంలోని పలు కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యులుగా రాణిస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది సైతం తమ సంస్థ తరపున 150 మంది విద్యార్థులు వైద్యవిద్యను అభ్యసించేందుకు చైనా వెళుతున్నారని వెల్లడించారు. ప్రొ.లియాండ్ ఝూంగ్‌బావో మాట్లాడుతూ.. దాదాపు 40 దేశాలకు చెందిన విద్యార్థులు విద్యనభ్యసించేందుకు చైనాకు వస్తున్నట్లు పేర్కొన్నారు.




**అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న రాజారామ్, చైనా ప్రతినిధులు**